TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 66 శనివారం, ఏప్రిల్ 04, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** టెక్స్‌టైల్ ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెచ్ఐసీసీలో ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ.. టెక్స్‌టైల్స్ రంగ ప్రముఖులందరికీ తెలంగాణ, హైదరాబాద్ స్వాగతం పలుకుతోందన్నారు. అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర భారతదేశానికి ఉందని తెలిపారు. శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సంప్రదాయాలు టెక్స్‌టైల్స్‌ను పరిపూర్ణంగా తీర్చిదిద్దాయని వివరించారు. తెలంగాణ డీఎన్ఏలోనే టెక్స్‌టైల్ ఉందన్నారు. నిజాం కాలంలో ప్రపంచం నలుమూలల నుంచి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారని తెలిపారు. టెక్స్‌టైల్ కేవలం పరిశ్రమ కాదని.. జీవనాధారమని చెప్పారు. టెక్స్‌టైల్స్ రంగంలో తెలంగాణ ముందంజలో ఉండటానికి చారిత్రక కారణాలు ఉన్నాయని వెల్లడించారు.డీప్‌టెక్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఎనర్జీ ఇలా అనేక రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని సీఎం తెలిపారు. తమ విజన్ 'తెలంగాణ రైజింగ్ 2047' మరోసారి స్పష్టం చేశారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేశామన్నారు సీఎం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలో టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని తెలిపారు. ఇటీవల నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోలను ఇక్కడ ప్రారంభించిందన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయని.. ఇప్పుడు హాలీవుడ్ కూడా చేరిందని అన్నారు. చిత్ర పరిశ్రమను తెలంగాణలో ప్రోత్సహిస్తామని వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యం అని సీఎం పేర్కొన్నారు. గ్రీన్ టెక్స్‌టైల్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశంలో తెలంగాణలో తయారైన దుస్తులు ధరించేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఖాళీ

## బీజేపీకి చోటు లేదు




**హైదరాబాద్, ఏప్రిల్3:** తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు.మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. ' బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుం బంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడింది. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు.

## నేటి ప్రజా పోరాటాలకు స్ఫూర్తి దొడ్డి కొమురయ్య



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమ రయ్య గారి అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాల కుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టు కోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

# దేశం మొత్తం ఒక దారి.. వైసీపీది మరో దారి



**అమరావతి, ఏప్రిల్ 2:** అమరావతికి చట్టబద్ధత కల్పించడం ప్రజల విజయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅన్నారు. శుక్రవారం సీఎం మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ అమరావతిని నాశనం చేయాలని చూస్తే తాము శాసనం చేశామని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ అమరావతికి చట్టబద్ధత లభించడం ప్రజా విజయమన్నారు. రెండు సభల్లోనూ 35 మంది వరకు ఎంపీలు అమరావతికి మద్దతుగా మాట్లాడారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు 5 కోట్ల ప్రజల తరఫున సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. దేశం మొత్తానిది ఒక దారైతే... తమదో దారి అన్నట్లు వైసీపీ వ్యవహరించిందని సీఎం విమర్శించారు. రాష్ట్రం, దేశం నాశనమైనా పర్వాలేదు.. తమకు స్వార్థ రాజకీయమే ముఖ్యమన్నట్లుగా వైసీపీ వ్యవహరించిందని ఆరోపించారు.తెలంగాణకు వ్యతిరేకంగా కాదు.తెలంగాణ తన బ్రెయిన్ చైల్డ్ అని.. తెలుగుదేశం పార్టీని అక్కడే స్థాపించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణకు తాను వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ఏడు మండలాలను ఏపీలో కలిపితేనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. తనకున్న అనుభవం, కేంద్ర సహకారంతో ఆ ఏడు మండలాలు ఏపీలో కలిశాయని తెలిపారు. ఆ ఏడు మండలాలు కల్పితేనే పోలవరం సాకారం అవుతుందని కేంద్రం గుర్తించిందన్నారు.శివరామకృష్ణన్ కమిటీ నివేదిక ఆధారంగా గుంటూరు - విజయవాడ మధ్య రాజధాని ఉంటే బాగుంటుందని అందరూ అన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రం మధ్యలో ఉన్న ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంతానికి రాజకీయ, సాంస్కృతిక ప్రాధాన్యం ఉందన్నారు. సమృద్ధిగా నీరు, సారవంతమైన భూములు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఆనాడు అసెంబ్లీలో వైసీపీ కూడా రాజధానిని సమర్థించి, కనీసం 30 వేల ఎకరాలు ఉండాలని జగన్ చెప్పారని ముఖ్యమంత్రి తెలిపారు. గుంటూరు - విజయవాడ మధ్యలోనే రాజధానిని ఏర్పాటు చేయాలని ఆనాడు జగన్ అన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు.అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై సీఎం చంద్రబాబును మీడియా ప్రతినిధులు అభినందించారు. సీఎం అందరికీ స్వయంగా స్వీట్స్ తినిపించారు. ఇది చాలా గర్వించదగిన క్షణాలని, అవ ుురావతి అంటే ఎమోషన్ అని సీఎం అన్నారు. ఆనందంలో తాను కూడా స్వీట్ తింటానని చెప్పి స్వయంగా స్వీట్ తిన్నారు. అందరికీ స్వయంగా స్వీట్స్ పంచి సీఎం చంద్రబాబు పండగ వాతావరణం సృష్టించారు.

## గ్రూప్-1 నియామకాలపై సుప్రీంకోర్టు తీర్పు



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్ -1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తు న్నామన్నారు.కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధార పడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని వెల్లడించారు. వారికి మరోసారి సీఎం అభినందనలు తెలియజేశారు.ప్రభుత్వం ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

హైదరాబాద్‌లోని పలు పబ్బుల్లో ఈగల్ టీం తనిఖీలు

# 8 మందికి డ్రగ్స్ పాజిటివ్




**హైదరాబాద్ :** మాదకద్రవ్యాల కట్టడి లక్ష్యంగా తెలంగాణ ఈగల్ టీం పోలీసులు హైదరాబాద్ లో నిఘాను మరింత ముమ్మరం చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పబ్‌లపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. కొండాపుర్‌లోని అరెనా పబ్‌లో పలువురికి అత్యాధునిక డ్రగ్ టెస్టింగ్ కిట్‌ల ద్వారా మొత్తం 64 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా 8 మందికి పాజిటివ్ అని తేలింది. పబ్‌లో భారీ ఎత్తున డ్రగ్స్ వినియోగం జరుగుతోందన్న పక్కా సమాచారంతో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. కేవలం స్థానిక పోలీసులే కాకుండా, ఈగల్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు.డ్రగ్స్ వినియోగిస్తే చర్యలు తప్పవు : నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద పలు కేసులు నమోదు చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. యువకులు పబ్‌కు వచ్చేముందే మాదకద్రవ్యాలు సేవించారా? డ్రగ్స్ వీరికి ఎలా లభిస్తున్నాయి అనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. యువకులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు పబ్ కల్చర్ పేరుతో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. హైదరాబాద్‌లోని అన్ని ప్రధాన పబ్‌లపై నిరంతరం నిఘా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి, బెంజోడియాజెపిన్, మెథాంఫెటమైన్ వంటి ప్రమాదకర మత్తుపదార్థాలను వినియోగించినట్లు పరీక్షల్లో తేలిందని ఈగల్‌పోలీసులుప్రకటన ద్వారా తెలిపారు.

# తమిళనాడు ఎన్నికలు

## 27 మంది అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే మొత్తం 27 మంది అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు విడుదల చేసింది. డీఎంకే కూటమిలో భాగంగా కాంగ్రెస్ మరోసారి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. శ్రీపెరుంబుదూరు నుంచి పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కె.సెల్వపెరుంతగై మరోసారి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లోనూ ఆయన శ్రీపెరుంబుదూరు నుంచి పోటీ చేసి ఏఐఏడీఎంకే అబ్యర్థి కె.పళనిపై 11,000 అధిక్యంతో గెలుపొందారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పొన్నేరి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే దురై చంద్రశేఖర్ మరోసారి పొన్నేరి నుంచి పోటీ చేస్తున్నారు. కృష్ణగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి డాక్టర్ ఎ చెల్ల కుమార్ పోటీలో ఉండగా, వేలచ్చేరి నుంచి జేఎంహెచ్ ఆసాన్ మౌలానా, షోలింగూర్ నుంచి ఏఎం మునిరత్నం, ఉతంగారై అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆర్ కుప్పుస్వామి పోటీ చేస్తున్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మార్చి 30న ప్రారంభమైంది. ఏప్రిల్ 6వ తేదీతో నామినేషన్ల సమర్పణ గడువు ముగియనుంది. ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం



**మహబూబ్ నగర్ :** బీసీలకు ,కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధు డు దొడ్డి కొమురయ్య() జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్ల మాత్రమే నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసినట్టు వెల్లడించారు. యాదవులకు గోర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు.దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ కేసీఆర్‌ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు రాగా బీఆర్ఎస్ హయాంలో ప్రతి రోజు నీళ్లు ఇచ్చామని వివరించారు.రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేమని, సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామని తెలిపారు. పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేశారని తెలిపారు .విద్య,ఉద్యోగాల్లో రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి: బిజెపి రాష్ట్ర నాయకులు బి కొండయ్య

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

మక్తల్ పట్టణంలో ఆత్మీయ హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే హిందూ సమ్మేళనము తేదీ 6 /4/2026 సాయంత్రం ఐదు గంటలకు శ్రీ నల్లజానమ్మ దేవాలయం నుండి ర్యాలీగా బయలుదేరి శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని రాంలీలా మైదానం దగ్గర జరగబోయే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమస్త హిందూ బంధువులు ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని హిందూ ఐక్యతను, సమరసతను చాట వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ శ్రీరామ్ , మాలే కటి నరసింహారెడ్డి కావలి వెంకటేష్ , శ్రీనివాస్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి కర్ని స్వామి దేవరింటి నరసింహారెడ్డి , మక్తల్ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ రాజశేఖర్ రెడ్డి ఆంజనేయులు ,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్ సత్యనారాయణ రామ్ మహదేవ్ విద్యాసాగర్ , రాకేష్ శ్రీధర్ బీజేవైఎం నాయకులు రాజు గౌడ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు



# ప్రమాదకరంగా.జాతీయ రహదారిపై పైప్ లైన్ లీకేజీ.పట్టించుకోని అధికారులు

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా



మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండల కేంద్రంలోని బస్ స్టాప్ సమీపంలో జాతీయ రహదారిపై వారం రోజుల నుండి.నీటి సరఫరా చేసే పైప్ లైన్ లీకేజీ అయ్యింది. దీంతో రోడ్డు గుంతగా మారింది. మూడు రోజు లుగా పైప్ లైన్ లీకేజీ అవుతూ రోజు రోజుకు రోడ్డు గుంత పెద్దగా అవుతున్నది. వాహనదారులకు ఇబ్బంది కలుగుతున్నా పైప్లాన్ లీకేజీ కారణంగా కలుషిత నీరు సరఫరా అవుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం పట్ల ప్రజలు విమర్శిస్తున్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు, కలుషిత నీరు తాగి ప్రజలు అస్వ స్థతకు గురయ్యే పరిస్థితి దాపురించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైప్లైన్ లీకేజీ కారణంగా ప్రమాదాలు, ప్రజలు రోగాల బారిన పడిన అధికా రులే పూర్తి గా బాధ్యత వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# వీరా హనుమాన్ విజయ శోభాయాత్ర విజయవంతం

**- సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు**

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా



మక్తల్ నియోజకవర్గం.స్థానిక మక్తల్ పట్టణంలో వీర హనుమాన్ విజయోత్సవ పర్వదిన సందర్భంగా విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయ శోభాయాత్ర ఆజాద్ నగర్ చౌరస్తా ఉమామహేశ్వర ఆలయం నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా కొనసాగుతూ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, కోలాట భజనలు, అడుగుల భజనలు, రామనామ సంకీర్తనలతో, హనుమాన్ సంకీర్తనలతో యువకుల నృత్య ప్రదర్శనల మధ్య అంగరంగ వైభవంగా, కనుల వేడుకగా సాగిన శోభాయాత్ర లో వందలాదిమంది పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి శోభాయాత్ర కార్యక్రమం విజయవంతం కావడానికి సహాయ సహకారాలు అందించిన స్థానిక శాసనసభ్యులకు, మాజీ శాసనసభ్యులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, వివిధ పార్టీల ప్రముఖులకు, వివిధ భజన మండలీల సభ్యులకు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులకు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులకు, వివిధ స్వచ్ఛంద సంస్థల సంఘాల ప్రతినిధులకు, మున్సిపల్ శాఖ అధికారులకు, సిబ్బందికి, పోలీస్ శాఖ అధికారులకు, సిబ్బందికి, ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా ప్రతినిధులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. భవదీయ

విశ్వహిందూ పరిషత్ భజరంగదళ్ మక్తల్ ప్రఖండ

# విద్యా కమిషన్ నివేదికపై సమగ్ర చర్చ జరగాలి

**- పీఆర్సీని వెంటనే అమలు చేయాలి: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి**

కొత్తగూడెం, ఏప్రిల్ 03 :

రాష్ట్ర విద్యా కమిషన్ నివేదికపై ఉపాధ్యాయ సంఘాలు, విద్యా రంగ నిపుణులతో సమగ్రంగా చర్చించాలని, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం తగదని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయంలో బి.మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




**జీఓ 25ను సవరించాలి..**

ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యా రంగానికి గొడ్డలిపెట్టుగా మారే అంశాలను నివేదిక నుంచి తొలగించాలని కోరారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఏర్పాటు చేయాలి. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించాలి. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, 50 మంది విద్యార్థులు దాటిన చోట తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా జీఓ 25ను సవరించాలని డిమాండ్ చేశారు.

**పీఆర్సీ, డీఏ బకాయిలు చెల్లించాలి**

రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగులు, పెన్షనర్లు రెండో పీఆర్సీ కోసం ఎదురుచూస్తున్నారని, గడువు పొడిగించకుండా వెంటనే నివేదిక తెప్పించుకుని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లుల విడుదల, బకాయి ఉన్న నాలుగు వాయిదాల డిఏ లను వెంటనే ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలు రూపొందించి, పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ జెఏసి నేతృత్వంలో పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి. 2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలి. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి. మోడల్ స్కూల్, గురుకుల ఉద్యోగులకు 010 పద్దు కింద వేతనాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. కేజీబీవీ, సమగ్ర శిక్షా ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎం రాజయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వర్లు, బి కిషోర్ సింగ్, జిల్లా కార్యదర్శిలు ఎస్కె పాషా,హథీరాం, ఎం పద్మారాణి,పి. జయరాజు, తావూరియా, విజయ్ కుమార్, మంజీలాల్, మండలాల బాధ్యులు జి నాగేశ్వరరావు, ఎస్.కె మీరా హుస్సేన్, కే రాంబాబు,డి. హరి, వి బాలకృష్ణ, ఎ. వెంకటేశ్వర్లు, ఎన్.రమేష్, విజయ భాస్కర్,ఐలయ్య, రాందాస్, సురేష్, ప్రసాద్ బాబు, లక్ష్మ, రాజారావు, ఏ .రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీపురంలో ఘోర రోడ్డు ప్రమాదం గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిన వైనం

**- జరిగిన ప్రమాదంపై దర్యాప్తు చేపట్టిన తిరువూరు పోలీస్!**



మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.4

తిరువూరు(మం)లక్ష్మీపురం గ్రామం నూజివీడు రోడ్డు లో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం.క్యాటరింగ్ పనికి నూజివీడు వెళ్ళి తిరిగి వస్తున్నప్పుడు జరిగిన ప్రమాదముగా సమాచారంపల్సర్ బైక్ పై తిరువూరు వచ్చేందుకు ప్రయాణించిన 5.గురు మైనర్లు.

లక్ష్మీపురంలో ఒకరిని ఇంటి వద్ద దింపేందుకు జాతీయ రహదారి పైన మైనర్లు బైక్ దిగినట్లుగా సమాచారం ఆ సమయంలో వెనుక నుండి ఢీకొన్న గుర్తుతెలియని లారీ ఢీ కొట్టినట్లుగా వెల్లడి.

సంఘటన స్థలంలోనే ఇద్దరు నక్కా ఈశ్వర్ (16)మోదుగు సన్నీ (17) అక్కడికక్కడే మృతి చెందినట్లు వెల్లడిఇద్దరి మృతదేహాలు ఛిద్రంగా పడి ఉండడంతో స్థానికులు భయానక ఆందోళనకు గురైనట్లు తెలిపారు మరో ముగ్గురికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం.దైదా వెంకటేశ్వరరావు (16) ధారావతు రామ్ చరణ్ (17) లకు తీవ్రగాయాలు. బాలమర్తి చరణ్ తేజ్ (17)పరిస్థితి విషమం అత్యవసర చికిత్సకై విజయవాడకు తరలింపు.సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.గిరిబాబు.పంచనామా నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లుగా సమాచారం.

# కంభంపాడు గ్రామంలోగుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువ మార్గం నిర్వహణ

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,ఏప్రిల్.4

ఏ.కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం భక్తి శ్రద్ధల మధ్య సిలువ మార్గం (వియా డోలొరోసా) కార్యక్రమం నిర్వహించారు. కభంపాడు గ్రామం నుంచి ప్రారంభమైన ఈ సిలువ మార్గం ఖమ్మంపాడు గ్రామ పురవీధుల గుండా కొనసాగింది.

ఈ కార్యక్రమం ఫాదర్ బుంగ సురేష్ ఆధ్వర్యంలో భక్తులకు కనుల పండుగగా జరిగిందిమండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి దీక్షలు తీసుకున్న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యేసుక్రీస్తు సిలువ మార్గాన్ని స్మరించుకున్నారుఈ సందర్భంగా ఫాదర్ బుంగ సురేష్ మాట్లాడుతూ,యేసు క్రీస్తు మనుషుల పాపాల విముక్తి కోసం సిలువపై తన ప్రాణాలను అర్పించిన రోజును గుడ్ ఫ్రైడేగా క్రైస్తవులు ఆచరిస్తారని తెలిపారు. మనం చేసిన పాపాలను తనపై వేసుకుని మానవాళి రక్షణ కోసం ఆయన త్యాగం చేశారని చెప్పారు. బైబిల్ ప్రకారం ఆయన



పొందిన గాయాల వల్ల మనకు స్వస్థత లభించిందని పేర్కొన్నారు. యేసు క్రీస్తు మరణం ద్వారా దేవునికి మరియు మనిషికి మధ్య ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని, అందుకే ఈ రోజు ప్రపంచ మానవాళికి పుణ్యదినంగా భావిస్తారని వివరించారుప్రభువు పరలోకమునుండి వచ్చి సాధారణ మనిషిగా సుమారు 33½ సంవత్సరాలు పాపరహితంగా జీవించి,కల్వరి గిరిపై పాపంపై విజయం సాధించారని తెలిపారు. నిర్దోషిగా జీవించిన ఆయనను సర్వమానవాళి కీర్తిస్తోందని భక్తులకు సందేశం ఇచ్చారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట పుల్లమ్మ,ఎంపీటీసీ కోట పుల్లారావు,గ్రామ ప్రజలు,మండల పరిధిలోని దీక్షపరులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ప్రణాళిక లేని ప్రజా పాలన సభలు. భూక్య రాజేష్ నాయక్

మన మహతి న్యూస్ సుజాత నగర్

ఈరోజు బిజెపి జిల్లా నాయకుడు భూక్య రాజేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

99 రోజుల ప్రణాళిక పేరుతో గ్రామ సభలు నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కార్యచరణ లేకుండానే కేవలం కాంగ్రెస్ పార్టీ ఇంకా ప్రజలలో ఉంది అని నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నట్టుగా ఉందనిచరణ పైసా ఎలా చెల్లదో , కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు చేరడం లేదని , గ్రామసభల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసుకుంటుందనీ విమర్శించారు.గ్రామాల్లో కనీస మౌలిక వసతులపై దృష్టి పెట్టడం లేదనీ , అదేవిధంగా లబ్ధిదారులు పొందాల్సినటువంటి సంక్షేమ పథకాలను అనేక రకాల సమస్యలతో అవి వారికి చేరకుండా చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండున్నర సంవత్సరాల కాలంలో 420 హామీలలో కనీసం 6 గ్యారంటీలను కూడా ప్రజలకు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందనీ విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లలో శ్రీ1, శ్రీ2 ,శ్రీ3 అనేసి గ్రేడింగ్ సిస్టం పెట్టి వారికి సకాలంలో బిల్లు అందించడంలో జాప్యం జరుగుతు,అదేవిధంగా ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా అమలు చేయలేదనీ, మహిళలకు 2500 వుసే లేదనీ ,రైతు కూలీలకు భరోసా లేదునీ , భారతి ద్వారా ఒక పట్టా కూడా మంజూరు చేయలేదనీ ,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి జాడ లేదని అలాంటివి ఎన్నో సమస్యలు పెట్టుకొని, కేవలం నోటికి వచ్చిన హామీలన్నీ ఇచ్చి జనాలని



మోసం చేస్తూ 99 రోజుల ప్రణాళిక అంటూ కాలక్షేపం చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ ప్రణాళిక సంబంధించిన బడ్జెట్ను కూడా విడుదల చేయాలనీ , ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టిన తర్వాతనే గ్రామ సభలు నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఇప్పటివరకు ఏ ఒక్క నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించకపోవడం మన జిల్లా చేసుకున్న దురదృష్టం అని ఎద్దేవా చేశారు.గ్రామసభల పేరుతో గ్రామ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నటువంటి రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికైనా మేల్కొని ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలి. రెండవ దఫా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో , ఇందిరమ్మ కమిటీలు వేసి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తూ, లిస్టు వన్, లిస్టు 2, గా విభజిస్తూ పేదవాడి ఇంటి కల మీద నీళ్లు జల్లుతున్నారనీ మండిపడ్డారు.ఐదు లక్షల రూపాయలతో పేదవాడి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలనీ కోరారు.గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీగా ఉంటూ ఇప్పుడు గృహ నిర్మాణ శాఖ మరియు రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్నటువంటి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉంటే అంత మందికి ఇల్లు నిర్మించేటటువంటి పూర్తి బాధ్యతను తీసుకొవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలు పేదలకు చేరే విధంగా ఉండాలి, కానీ దళారుల చేతిలో ఉండకూడదని హితవు పలికారు.

# తిరువూరు ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే కార్యక్రమం

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.4



మధిర రోడ్డు ఆర్సీయం చర్చి నుండి పట్టణంలోని పుర వీధుల్లో గుడ్ ఫ్రైడే (పరిశుద్ధ శుక్రవారం) యేసుక్రీస్తు సిలువపై చేసిన త్యాగాన్ని మానవాళి పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమను గుర్తుచేసే పవిత్ర దినం ఈ సందర్భంగా ఆరాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఫాదర్ జంగం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ రోజు మన పాప పరిహారార్థం క్రీస్తు చేసిన మహా త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రేమ క్షమాగుణం త్యాగనిరతి వంటి గొప్ప విలువలను మన జీవితాల్లో అలవర్చుకోవాలని ఈ సందర్భంగా యేసుక్రీస్తు చూపిన మార్గం మనిషిని మంచితనానికి సేవాభావానికి నడిపించే దారిగా నిలుస్తుందని ఫాదర్ జంగం విజయకుమార్ తెలిపారు. క్షమాగుణాన్ని అలవరచుకుని సమాజంలో మంచి మార్పుకు కారణమవ్వాలని పేర్కొన్నారు. యువత యేసుక్రీస్తు ఆదర్శాలను అనుసరించి సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర,సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రీఫాబ్రికేటెడ్ నూతన గ్రంథాలయాన్ని పరిశీలించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు





**మన మహతి న్యూస్ భద్రాచలం**
నూతనంగా గ్రూప్-1 ద్వారా ఎంపికై శిక్షణలో భాగంగా నూతన ప్రేఫాబ్రీకేటెడ్ గ్రంథాలయ భవనాన్ని పరిశీలించేందుకు వచ్చిన 21 మంది డిప్యూటీ కలెక్టర్లను లైబ్రేరియన్ మరియు గిరిజన శాఖ ఇంజినీర్ల బృందం సాదరంగా ఆహ్వానించింది.
ఐటిడిఎ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఏఎస్ గారి సూచనలతో గత సంవత్సరం ఉప ఇంజనీర్ హరీష్, సహాయ ఇంజనీర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రీఫాబ్రికేటెడ్ గ్రంథాలయాన్ని 90 రోజులలో యుద్ధప్రాతిపదికన తక్కువ ఖర్చుతో పూర్తి చేసిన విషయాన్ని గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ ట్రైనీ అధికారులకు వివరించారు అనంతరము విద్యార్థులకు ట్రైనీ అధికారులు పరీక్షల్లో విజయం సాధించేందుకు పలు సలహాలు సూచనలు అందించారు.
ఈ యొక్క కార్యక్రమములో గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ తో పాటు ఉప ఇంజనీర్ హరీష్, ఎ ఓ రాంబాబు, లైబ్రరియన్ ఎస్ కె జానీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# రోహిత్ కావేరి (అమూల్య ) మ్యారేజ్ రిసెప్షన్ లో నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పోరిక జగన్ నాయక్, ఎంపీ పోరిక బాలరాం నాయక్, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, పల్లవి రాజు నాయక్.

**ములుగు జిల్లా ఏప్రిల్ 3 మహతి న్యూస్ ప్రతినిధి :-**
ములుగు జిల్లా మదనపల్లి గ్రామంలో పోరిక అర్పిత ఉత్తమ్ కుమార్, కుమారుడు రోహిత్ జరుపుల సూర్య కళ రమేష్ కుమార్తె కావేరి (అమూల్య) ములుగు జిల్లా మదనపల్లి గ్రామంలో మ్యారేజ్ రిసెప్షన్ ఘనంగా నిర్వహించడం జరిగింది. రిసెప్షన్ లో హాజరైన ముఖ్య నాయకులు మాజీ మినిస్టర్ పోరిక జగన్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, పోరిక విజయ్ కుమార్, వగావత్ వరుణ్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, భూక్య శ్రవణ్ కుమార్, రామల్ నాయక్, పోరిక రామన్న నాయక్, పోరిక కవిత విజయ్ కుమార్, కొర్ర విమల జట్ మాల్, నారాయణ సింగ్, పోరిక నంద నాయక్, సక్రు నాయక్, ధరమ్ సింగ్, రవినాథ్, పోరిక సునీల్ కుమార్, పోరిక రాహుల్ సింగ్, హరికృష్ణ, బాలకృష్ణ, ధారావత్ రాంచందర్ నాయక్, రాజేష్, వేణు, రాజన్న, రవి, ధరమ్ సింగ్, రామ్ కుమార్, అజ్మీరా జపాల్ సర్పంచ్, ప్రతాప్ సింగ్, రంజిత్ నాయక్, బికన్ నాయక్, బాలాజీ, అరుణ గోవిందు నాయక్, జరుపుల రవి, శ్రీకాంత్, మోహన్ లాల్, ఉదయ్ సింగ్, సురేష్, యమున విష్ణు, లత వేణు, గోపాల్, సంగీత రవీంద్ర, వనిత మధుసూదన్, ప్రియతమ్ కుమార్, విజయ్ కుమార్,



వేణుగోపాల్, నాయక్, ప్రమీల సమ్మయ్య, శారద సారయ్య, అమృత సమ్మయ్య, విమలాబాయి పదం సింగ్, విజయ నారాయణ సింగ్, సుజాత దేవ్ సింగ్, చంద్రకళ శ్రీనివాస్, భరత్ కుమార్ మ్యారేజ్ రిసెప్షన్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది...

# ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ మరియు హెడ్ కానిస్టేబుళ్ళు వారి స్వంత జిల్లాల్లో పని చేయకూడదు అన్న నిబంధన ను ఎత్తి వేయాలి.

**- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియా ముఖంగా వినతి.**



**సంగారెడ్డి,ఏప్రిల్ 03,మన మహతి న్యూస్ :** ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుళ్ళ సాధారణ బదిలీలలో భాగంగా ఐదురోజుల క్రితం ఎక్సైజ్ శాఖ బదిలీ నిబంధనల ను విడుదల చేసింది. ఈ నిబంధన ల్లో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుల్లు ఇప్పటి వరకు పనిచేస్తున్న, వారి స్వంత జిల్లాలలో పనిచేయకూడదని 8 (ట) క్లాజ్ ను చేర్చారు. కింది స్థాయి ఉద్యోగుల విషయం లో ఇలాంటి నిబంధన విధించడం సరైంది కాదు. ఈ నిబంధన వల్ల సంగారెడ్డి జిల్లాలోని 150 మంది కానిస్టేబుళ్ల కుటుంబాలు, రాష్ట్ర వ్యాప్తంగా 3000 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. రెండు సంవత్సరాల్లో రిటైర్ అయ్యే హెడ్ కానిస్టేబుళు ళ్ళ సైతం ఈ నిబంధన వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. కుటుంబాలకు దూరంగా ఉండటం తో పాటు, వారి పిల్లల చదువుల పై సైతం తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకుని మానవతా దృక్పథం తో ఈ 8 (ట) నిబంధను వెంటనే తొలగించాలని, ఈ విషయం లో పునరాలోచించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను మీడియా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను.సంగారెడ్డి జిల్లా లో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ళు 150 మంది నా దగ్గర కు వచ్చి నన్ను కలిసి వారి సమస్యను విన్నవించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళమని వారు నాకు వ్విజ్ఞప్తి చేశారు.సమయాభావం ,అత్యవసర పరిస్థితి ఉన్నందున వెంటనే ఈ సమస్యను పరిశీలించి నిబంధన ను ఎత్తి వేయాలని , ఎవరికి ఇబ్బంది కలగకుండా బదిలీలు చేపట్టాలని ఎక్సైజ్ శాఖ మంత్రి, ముఖ్య మంత్రి లను మీడియా ముఖంగా కోరుతున్న.

# సంగారెడ్డిలో జగ్గారెడ్డి హామీలు -- భూ లక్ష్మమ్మ గుడి పునఃస్థాపన, వ్యాపారులకు ఊరట.





**సంగారెడ్డి, ఏప్రిల్ 03,మన మహతి న్యూస్ :** నేషనల్ హైవే విస్తరణలో భాగంగా తొలగించబడిన భూ లక్ష్మమ్మ గుడిని తిరిగి అదే ప్రాంతంలో, రోడ్డు పక్కన భవిష్యత్తులో ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ గుడిని పునఃస్థాపించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.అలాగే, హైవే విస్తరణ పనుల కారణంగా పండ్ల దుకాణాలు, పాన్ డబ్బాలు, టిఫిన్ బండ్లు కోల్పోయిన చిన్న వ్యాపారులకు కూడా ఆయన భరోసా ఇచ్చారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యిన వెంటనే వారికి తిరిగి దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా సహాయం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభావిత వ్యాపారులు తమ వివరాలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జార్జ్ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.
జగ్గారెడ్డి చేసిన ఈ ప్రకటనతో స్థానిక వ్యాపారుల్లో ఆశలు పెరిగాయి. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సదాశివపేటలో కాంగ్రెస్ నేతల ఘాటు విమర్శలు -- ఎమ్మెల్యేకు సవాల్.





**సంగారెడ్డి,ఏప్రిల్ 03,మన మహతి న్యూస్ :** స్థానిక కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. "మీ అక్రమాలన్నింటినీ బయటపెడతాం" అంటూ ఘాటుగా హెచ్చరించారు.
సదాశివపేటలో ఎమ్మెల్యే కుటుంబానికి సంబంధించిన భూకబ్జాల చరిత్రను ప్రజల ముందుకు తీసుకువస్తామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ముఖ్యంగా ఆయన తమ్ముడు చేసిన కబ్జాలు, అక్రమాలపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.
181 సర్వే నంబర్‌లో ఉన్న సీలింగ్ భూమిని ఎమ్మెల్యే తన భార్య పేరుతో అక్రమంగా విక్రయించారని ఆరోపించారు. అలాగే టీఎన్జీవో భవన్ మరియు దాని వెనుక ఉన్న భూమిపై అక్రమ లీజుల వ్యవహారం జరిగిందని, భవనంలోని షట్టర్లను వ్యక్తిగత అవసరాల కోసం విక్రయించారంటూ విమర్శలు చేశారు.
మున్సిపల్ రోడ్లను ఆక్రమించి భారీ కమర్షియల్ భవనం నిర్మించి, దానిని కార్పొరేట్ విద్యాసంస్థకు అద్దెకు ఇచ్చారని కూడా ఆరోపించారు. ఆ విద్యాసంస్థ అనుమతులను వెంటనే రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.
బీఆర్ఎస్ పాలనలో అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ విధానాలు మరియు జగ్గారెడ్డి నిర్ణయాలను విమర్శించే హక్కు ఎమ్మెల్యేకు లేదని వ్యాఖ్యానించారు."ఇది కేవలం ప్రారంభం మాత్రమే... 1995 నుంచి 2026 వరకు జరిగిన అవినీతి, అక్రమాలన్నింటినీ బయటపెడతాం" అంటూ కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. చివరగా ఎమ్మెల్యేను ఉద్దేశిస్తూ "తస్మాత్ జాగ్రత్త" అని తీవ్రంగా స్పందించారు.

# విస్సన్నపేట మండలం లో ప్రత్యేక అధికారిగా తహసీల్దార్

**- కే.లక్ష్మి కళ్యాణి బాధ్యతల స్వీకారం**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,ఏప్రిల్.4**
విస్సన్నపేట మండలం గ్రామపంచాయతీలలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల ఐదేళ్ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల నియామకాన్ని చేపట్టింది. ఈ నేపథ్యంలో విస్సన్నపేట మండల తహసిల్దార్ కే. కళ్యాణి లక్ష్మి గురువారం నరసాపురం గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మండల పరిధిలో ప్రజా సమస్యలను సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అంతరాయం లేకుండా కొనసాగించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిందని వెల్లడించారు.
ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని,పారదర్శకంగా పరిష్కరించడం తమ ప్రాధాన్యతగా ఉంటుందని కే. కళ్యాణి లక్ష్మి పేర్కొన్నారు. గ్రామస్థులు సహకరించాలని ఆమె కోరారు.

# రసాయన శాస్త్రంలో బొట్లా దుర్గావరప్రసాదుకు పీహెచ్.డీ.



**సంగారెడ్డి, ఏప్రిల్ 03, మన మహతి న్యూస్:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి దుర్గావరప్రసాదు బొట్లా డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ట్రయాజోలో/ఆక్సాడియాజోలో-లింక్డ్ హైబ్రిడ్ హెటెరోసైక్లిక్ స్కాఫోల్డ్ ల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధమైన మూల్యాంకనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ పరిశోధన సంభావ్య క్యాన్సర్ నిరోధక, యాంటీ బాక్టీరియల్ అనువర్తనాలతో నూతన హెటెరోసైక్లిక్ సమ్మేళనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనంలో పిరిమిడిన్లు, థియాజోల్స్, ట్రయాజోల్స్, ఆక్సాడియాజోల్స్ వంటి ఔషధపరంగా ముఖ్యమైన నిర్మాణాలను కలిగి ఉన్న అనేక హైబ్రిడ్ హెటెరోసైక్లిక్ అణువుల సంశ్లేషణ, జీవ మూల్యాంకనం ఉన్నాయన్నారు.ఈ అధ్యయనం రొమ్ము (ఎంసీఎఫ్-7), ఊపిరితిత్తుల (ఏ-549) క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా ఆశాజనకమైన ఇన్-విట్రో క్యాన్సర్ వ్యతిరేక చర్యను ప్రదర్శించే కొత్త సమ్మేళనాల అభివృద్ధికి దారితీసిందని, కొన్ని ప్రామాణిక మందులతో పోలిస్తే మెరుగైన సైటోటాక్సిసిటీని చూపించినట్టు తెలిపారు. ఈ పరిశోధన మానవ వ్యాధికారక బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా బలమైన యాంటీ బాక్టీరియల్, బయోఫిల్మ్-నిరోధక లక్షణాలతో కూడిన సమ్మేళనాలను, సాల్మొనెలా టైఫిమురియం, ఎస్చెరిచియా కోలికి వ్యతిరేకంగా గుర్తించదగిన కార్యకలా పాలను కూడా గుర్తించినట్టు వివరించారు.క్యాన్సర్ నిరోధక, యాంటీ బాక్టీరియల్ ఔషధ ఆవిష్కరణలో చికిత్సా ఏజెంట్లుగా మరింత అభివృద్ధి చెందడానికి కొత్తగా సంశ్లేషణ చేసిన హైబ్రిడ్ హెటెరోసైక్లిక్ స్కాఫోల్డ్ ల సామర్థ్యాన్ని ఈ పరిశోధనలు ఎలుగెత్తి చాటాయన్నారు.డాక్టర్ బొట్లా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ

**- గురు లోకా మసంద్ పుణ్యక్షేత్ర సందర్శన.**

**ఏప్రిల్ 03,మహతి న్యూస్ ప్రతినిధి :-**
తెలంగాణ రాష్ట్రం, కొడంగల్ నియోజకవర్గం లోని 17 శతాబ్దంలో జీవ సమాధి పొందిన శ్రీశ్రీ గురువు లోక మసంద్ మహారాజ్ పుణ్యక్షేత్రాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ తరపున అమర్ సింగ్ తిలావత్ మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమ్లా నాయక్, రాష్ట్ర కార్యదర్శి హరి నాయక్, రాష్ట్ర మీడియా సెక్రెటరీ భీముడు నాయక్ సందర్శించి రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా రేవంత్ రెడ్డికి శ్రీశ్రీ గురు లోకా మసంద్ మహారాజ్ జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలియజేసింది. అదేవిధంగా నిజాం ప్రభుత్వ హయాంలో జగద్గురువు సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ సందర్శించిన బంజారాహిల్స్ ( హైదరాబాద్) ప్రాంతాన్ని బహుమానంగా సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ కి ఫర్మానా జారీ చేసిన బంజారాహిల్స్ లో సంత్ శ్రీశ్రీ సేవాలాల్ పేరిట భవ్యమైన మందిరాన్ని నిర్మించుటకు మరియు సంత్ శ్రీశ్రీ సేవాలాల్ పేరిట ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యూనివర్సిటీని నిర్మించుటకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆదేశించాలని శ్రీశ్రీ గురు లోక మసంద్ మహారాజ్ గారిని వేడుకున్నాము. అదేవిధంగా ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అయినను బంజారా ప్రతినిధులకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లేదు కావున వెంటనే బంజారా ప్రతినిధులకు మంత్రివర్గంలో చోటు కల్పించుటకు ముఖ్యమంత్రికి ఆజ్ఞలు జారీ చేయాలని శ్రీ శ్రీ గురు మహారాజ్ ని ప్రార్థించాము మరియు కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పడినప్పటినుంచి ఇప్పటివరకు శ్రీ శ్రీ గురు లోకామసాద్ మహారాజ్ మందిరం నిర్మాణానికి ఒక పైసా కూడా కేటాయించక పోవడం వల్ల మందిర నిర్మాణం పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి ఇది చాలా బాధాకరం అందువలన మనస్థాపానికి గురైన కొందరు భక్తులు దాదాపు 25 లక్షల రూపాయలు జమ చేసుకొని గర్భగుడి లోపల పాల రాతితో నిర్మాణం చేపట్టడం జరిగింది. కావున ప్రభుత్వం ఇటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే భక్తుల సౌకర్యార్థం శ్రీశ్రీ గురు లోకా మసంద్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి కావలసిన దాదాపు కోటి రూపాయలను మంజూరు చేసి వెంటనే పనులను ప్రారంభించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరపున మోహన్ సింగ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర శాఖ డిమాండ్ చేస్తున్నది....

# శ్రీ దొడ్డి కొమురయ్య జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించబడినది.



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మన మహతి న్యూస్ ఏప్రిల్ 3 ప్రతినిధి :-**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉతర్వులను అనుసరించి, జిల్లా కల్లెక్టర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆద్వర్యంలో తేదీ 03-04-2026 నాడు ఉదయం 10.00 లకు శ్రీ దొడ్డి కొమురయ్య జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించ బడినది. ఈ కార్యక్రమం లో శ్రీమతి ఆర్.ఎస్. చంద్రావతి , జిల్లా రెవెన్యూ అధికారి (ఎఫ్ ఏ సీ ), మరియు శ్రీమతి టి. ఝాన్సీ రాణి , జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పాల్గొని వారి సేవలను కొనియాడారు, జిల్లా రెవిన్యూ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. టి. ఝాన్సీ రాణి మాట్లాడుతూ శ్రీ దొడ్డి కొమురయ్య రైతుల హక్కుల కోసం పోరాడారు. 1946లో జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అన్యాయానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం మనందరికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమములో



శ్రీ గొంగల్ల తిరుపతి వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి, కురుమ సంఘం, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా మరియు శ్రీ దయ్యాల గట్టయ్య, ఉపాధ్యక్షులు కురుమ సంఘం, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అలాగే జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది మరియు వెనుకబడిన తరగతుల వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు....

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్‌లో నూతన కార్యవర్గ నియామకాలు





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 3 ప్రతినిధి:**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీలో నూతన కార్యవర్గ నియామకాలు జరిగాయి. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వేముల మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా ఇటిక్యాల కృష్ణ రెడ్డి, ఏనుగు జిలేందర్ రెడ్డి, అలాగే జిల్లా కార్యదర్శిగా ఉదండపురం సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.

**నేతల మర్యాదపూర్వక భేటీ:**
తమకు జిల్లా కమిటీలో బాధ్యతలు అప్పగించినందుకు గాను నూతనంగా నియమితులైన నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నేతలు నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

**సమిష్టి కృషితో పార్టీ బలోపేతం:**
ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి నూతన సభ్యులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సాయిపెట్ శ్రీనివాస్, తుంగతుర్తి రవి, బొమ్మక్ శ్రీనివాస్, సంతోష్ గౌడ్, రామస్వామి ముదిరాజ్ పాల్గొన్నారు. వీరితో పాటు అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేశ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంకి బిక్షపతి, శివ శంకర్, నాయకులు బత్తుల రాజు గౌడ్, బద్రి హేమంత్ కుమార్ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగారంలో అట్టహాసంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, ఏప్రిల్ 03 ప్రతినిధి**
తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, వీరయోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను నాగారంలోని దొడ్డి కొమురయ్య చౌరస్తాలో అత్యంత ఘనంగా నిర్వహించారు. నాగారం కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రాజకీయ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు మరియు సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు.పోరాట స్ఫూర్తి ఆదర్శంఈ సందర్భంగా కురుమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. భూస్వామ్య వ్యవస్థకు, అణచివేతకు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆయన త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
నివాళులర్పించిన ప్రముఖులుకురుమ సంఘం అధ్యక్షుడు చిన్నం భాస్కర్ కురుమ, ప్రధాన కార్యదర్శి మజ్జిగ కృష్ణ ఆధ్వర్యంలో



జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారిలో:నగరం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి
మాజీ చైర్మన్ చంద్రారెడ్డి
మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి
మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్
ఈ కార్యక్రమంలో కురుమ సంఘం కార్యవర్గ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్వారం దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం హుండీ లెక్కలు





**మన మహతి న్యూస్ సుజాత నగర్**
సర్వారం దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం దేవాలయ ఉద్యోగులు, కమిటీ సభ్యులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించారు. గ్రామ చందా, ఉద్యోగుల చందా, గత ఉద్యోగుల నిధులతో నిర్వహించిన ఖర్చులు పోను సుమారు రూ.7 లక్షలు 2026 సంవత్సరానికి మిగులు ఆదాయంగా తేలింది.ఈ సందర్భంగా చందా రూపంలో, వస్తువుల రూపంలో దేవాలయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన భక్తులందరికీ దేవాలయ కమిటీ మరియు ఉద్యోగుల కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, ఉద్యోగులు, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్

**(ఏ ఐ బీ ఎస్ ఎస్ ) తెలంగాణ రాష్ట్ర శాఖ.**



**హనుమకొండ జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా శ్రీశ్రీ గురు లోక మసంద్ మహరాజ్ జాతరను రాష్ట్ర పండుగగా జరుపుటకు జి.ఓ. నం.32 (తేదీ: 01-04-2026) జారీ చేసినందుకు రాష్ట్ర గిరిజన సమాజం ముఖ్యంగా బంజారా సమాజం తరపున ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసింది.
కొడంగల్ నియోజకవర్గం తిమ్మారెడ్డిపల్లి గ్రామం కొత్తపల్లి మండలం నారాయణపేట జిల్లాలో శ్రీ గురు లోకా మసంధ్ మహారాజ్ (బావోజి) 17వ శతాబ్దంలో ఈ ప్రదేశంలో జీవ సమాధి పొందారు. ఈ పుణ్యక్షేత్రము భక్తుల కోరికలు తీర్చే పవిత్ర పుణ్యక్షేత్రముగా వర్ధిల్లుతూ దిన దినాభివృద్ధి చెందుతున్నది. ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగినటువంటి ఈ దివ్య క్షేత్రానికి ఈనాడు కొడంగల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి శ్రీ గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు బంజారాల యొక్క చిరకాల కోరిక ఆకాంక్ష రాష్ట్ర పండుగగా జరపటం వల్ల యావత్ బంజారా జాతికి గొప్ప గౌరవం లభించినట్లు బంజార ప్రజలు భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసింది.
ఈ పవిత్ర జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించడం ద్వారా బంజారా సమాజానికి గర్వకారణం మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు మన సంస్కృతి పరిరక్షణకు ఒక బలమైన అడుగు. ఈ జాతరను రాష్ట్ర స్థాయిలో జరపడం వల్ల దేశవ్యాప్తంగా బంజారా సంప్రదాయాలకు మరింత గుర్తింపు లభిస్తుంది.ఇలాంటి మరిన్ని నిర్ణయాలు ముఖ్యంగా రాష్ట్ర మంత్రి మండలి లోకి బంజారా ప్రతినిధిని నియమించి గిరిజన సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా మోహన్ సింగ్ అధ్యక్షులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ ఆశిస్తున్నారు. ధన్యవాదాలతో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర శాఖ....

# సహచరుడి కుటుంబ వేడుకలో పాల్గొని ఐక్యత చాటిన గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులు



**మన మహతి న్యూస్ భద్రాది**
ఉద్యోగ బాధ్యతలతో పాటు సహచర ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా గిరిజన ఇంజనీరింగ్ శాఖలోని -రాజు శ్రీనివాస్ కుమార్తె వివాహానికి సుమారు 50 మంది ఉద్యోగులు, మిత్రులతో కలిసి ఐటిడిఎ భద్రాచలం నుండి రాజమండ్రికి వెళ్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఉప ఇంజనీర్ హరీష్ మరియు ఇతర అధికారులు, మిత్రులు పాల్గొన్నారు.

# వరి సాగు మానేస్తే ఎకరాకు రూ.10 వేల ప్రోత్సాహకం.. రేవంత్ సర్కార్ కీలక యోచన

హైదరాబాద్ :తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. దీంతో దేశంలో అత్యధికంగా వరిని పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉంది. అయితే వరిని అధికంగా పండించడం వల్ల వడ్ల సేకరణ ప్రభుత్వానికి కష్టతరంగా మారుతోంది. అదే సమయంలో బియ్యం నిల్వలు కూడా పేరుకుపోతున్నాయి. ఇక వరి పంట కారణంగా రైతులు నీటిని అధికంగా వినియోగించడంతో భూగర్భ జలాలు కూడా అడుగంటిపోతున్నాయి. ఇంకా పంట మార్పిడి లేకుండా రైతులు గత కొన్నేళ్లుగా ఒకటే వరి పంటను వేయడం వల్ల భూసారం కూడా తగ్గిపోతోంది. ఈ నేపథ్యంలోనే పంట మార్పిడి చేయాలని ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ రైతులు మాత్రం మారడం లేదు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అవుతోంది.పంట మార్పిడిని ప్రోత్సహించడం, అనవసరమైన వరి సేకరణ, నిల్వ ఖర్చులను తగ్గించడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కీలక నిర్ణయానికి శ్రీకారం చుట్టనుంది. రైతులు వరి సాగును వదిలేసి.. ఇతర పంటల వైపు మొగ్గుచూపేందుకు వారిని ప్రోత్సహించాలని నిర్ణయించింది. అందుకోసం వరి పంట వేయకుండా ఇతర పంటలు వేసే రైతులకు



ఎకరాకు రూ. 10 వేల ప్రోత్సాహకాన్ని అందించే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.వరి సాగును తగ్గించే పంజాబ్ రాష్ట్రంలో రైతులకు హెక్టారుకు రూ.17 వేలు అందిస్తోంది. అదే విధంగా తెలంగాణలో కూడా ఈ పంట మార్పిడి ప్రోత్సహక పథకాన్ని ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ సర్కార్ భావిస్తోంది. వరి పంటకు బదులుగా పప్పుధాన్యాలు, వాణిజ్య పంటలు, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వేరే పంటలను సాగు చేసే రైతులకు ఈ నగదు ప్రోత్సాహకం అందించాలని సర్కార్ యోచిస్తోంది.ఇప్పటికే వ్యవసాయ, ఆర్థిక శాఖల అధికారులతో ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ పథకాన్ని ఎలా అమలు చేయాలి అనే దానిపై ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వరి సేకరణ కోసం ఎకరాకు రూ.20 వేల వరకు ఖర్చు చేస్తోంది. తెలంగాణలో ఏటా రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి అవుతుండటంతో.. ఆ మిగులు నిల్వలను భద్రపరచడం రాష్ట్ర ప్రభుత్వానికి పెను భారంగా మారింది.గత వానా కాలం సీజన్‌లో దేశంలోనే అత్యధికంగా 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని తెలంగాణ రైతులు పండించారు. ఆ సీజన్‌లో వరి పంట సేకరణ కోసం.. రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 24 వేల కోట్ల వ్యయం చేసింది. ఇక యాసంగి సీజన్‌కు వచ్చే సరికి 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభఉత్వం కొనుగోలు చేయడంతో.. భారీగా నిల్వలు నిరుపయోగంగా గోదాంలలో పడి ఉన్నాయి.రేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం సేకరించే బియ్యం కోటాపై పరిమితులు విధించడంతో రాష్ట్రంలో మిగులు నిల్వలు భారీగా పేరుకుపోతున్నాయి. అదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్‌కు బియ్యాన్ని ఎగుమతి చేయడంలో వియత్నాం, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి గట్టి పోటీ ఎదురవుతుండటంతో పంట మార్పిడి చేయాలనే నిర్ణయానికి తెలంగాణ ప్రభుత్వం వచ్చింది.ప్రస్తుతం పప్పుధాన్యాలు, కూరగాయల ు, ఉద్యానవన పంటలు ముఖ్యంగా క్యాప్సికం, పూలు, ఇతర విదేశీ పండ్లు వంటి వాటికి ఉన్న డిమాండ్‌పై వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేస్తున్నారు. ఈ సమాచారం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన పంటల జాబితాను రూపొందించి రైతులకు ఇవ్వనుంది. వరి పంట సాగును మానేస్తే.. ఎకరాకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందించడమే కాకుండా.. ఇతర పంటలకు మంచి మద్దతు ధర, మార్కెటింగ్ సౌకర్యాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ పథకంపై త్వరలోనే కేబినెట్ సమావేశంలో చర్చించి.. అధికారిక నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది.

# కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!: సజ్జనార్



హైదరాబాద్ :వేసవి సీజన్ ప్రారంభమైందంటే చాలు.. సీజనల్ ఫ్రూట్ మామిడికి ఎనలేని ఆదరణ లభిస్తుంది. పండ్లలో రారాజుగా ప్రసిద్ధి చెందిన మామిడిలో రుచి, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినివ్వడమే కాకుండా జీర్ణక్రియనూ మెరుగుపరుస్తాయి. అయితే.. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను రసాయనాలతో(కాల్షియం కార్బైడ్) కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జానార్ ఎక్స్ వేదికగా స్పందించారు.వేసవి కాలం రాకతో పండ్లలో రారాజు మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సూచించారు సజ్జనార్.

# అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ

హైదరాబాద్, ఏప్రిల్ 3: రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు.ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం



పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు.ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.

# ఇసుక తవ్వకాల ఆదాయంపై వాసత్వాలు బయటపెట్టాలి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదా యంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధం గా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు (2014కు ముందు) కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం ?39 కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు.బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇసుక ధర టన్నుకు రూ.645 మాత్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మోపుతోందన్నారు. సర్వీస్



ఛార్జీలు టన్నుకు కాంగ్రెస్ ప్రభుత్వం ?3 నుంచి ?100కు పెంచబడినప్పటికీ, ఆదాయం మాత్రం పెరగకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరగ్గా, ఇప్పుడు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించి ఉదయం 6 నుంచి రాత్రి 9 వరకు తవ్వకాలు, 24 గంటల రవాణా అనుమతించినప్పటికీ ఆదాయం రెట్టింపు కాలేదని మన్నె క్రిశాంక్ తెలిపారు. ఈ పరిస్థితి చూస్తే ఇసుక ఆదాయం "సాండ్ మాఫియా" చేతుల్లోకి వెళ్లిపోతుందనే న్నారు.ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ (టావీణజ) మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. కాబట్టి, ఆయనకు వాస్తవ గణాంకాలు బాగా తెలుసని క్రిశాంక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలను వక్రీకరించి, తప్పుడు గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోంది అనే విషయంపై సీపీఆర్వో మల్సూర్ వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాల ఆదాయంపై పారదర్శకత కోసం పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలన్నారు. తెలంగాణ ప్రజలపై భారం మోపుతూ, వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వాన్ని నడపడం సరికాదని హితవుపలికారు. నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# 'తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి దీప్తి దొడ్డి కొమురయ్య'

రామగిరి, ఏప్రిల్ 03 : దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమర వీరుడిగా నిలిచి, ఆయన త్యాగం ప్రజల్లో స్వేచ్ఛా భావాన్ని, సమానత్వం కోసం పోరాడే స్ఫూర్తిని నింపిందని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని నల్లగొండ జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తరాల పరమేశ్ యాదవ్, టీఎన్జీఓస్ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగెల్లి మురళి, జె.శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1946 జూలై 4న విసునూరు రామచంద్రారెడ్డి అల్లరి మూకల



రౌడీలతో కలిసి సుమారు 40 మంది వచ్చి ప్రజలపై దాడులకు దిగిన ఘటనను గుర్తు చేశారు. ప్రజలతో కలిసి కర్రలు, బడిశెలు, గునపాలతో ప్రతిఘటించిన గుండాలను తరిమికొట్టే ప్రయత్నంలో దొడ్డి కొమురయ్య ముందుండి పోరాడినట్లు వివరించారు.యన ఆశయాలు సామాజిక న్యాయం సాధనకు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు.

# 20 ఏళ్ల కిందట తొలగించిన గుడిని.. మళ్లీ అక్కడే ఏర్పాటు చేయిస్తా.. జగ్గారెడ్డి ప్రకటన

సిద్ధిపేట:టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా సంగారెడ్డిలో 20 ఏళ్ల క్రితం తొలగించిన ఓ గుడిని.. రాబోయే రోజులలో మళ్లీ అదేచోట ఏర్పాటు చేయించాలని జగ్గారెడ్డి ( తూర్పు జయప్రకాష్ రెడ్డి ) నిర్ణయించారు. గతంలో జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా తొలగించిన భూ లక్ష్మమ్మ గుడిని.. తిరిగి రోడ్డు పక్కనే గతంలో వున్న చోటే భవిష్యత్తులో ఏర్పాటు చేయించనున్నట్లు ఈ మేరకు ప్రకటించారు. అలాగే రహదారి విస్తరణ పనులలో భాగంగా ఉపాధి కోల్పోతున్న పండ్ల దుకాణాల వ్యాపారులు, పాన్ డబ్బాలు, టిఫిన్ సెంటర్ నిర్వాహకులకు రహదారి విస్తరణ పనులు పూర్తి కాగానే.. రహదారి పక్కనే తిరిగి వాటిని ఏర్పాటు చేయిస్తామని జగ్గారెడ్డి తెలిపారు. నష్టపోతున్నవారు ఈ విషయాన్ని గమనించుకుని.. టీపీసీసీ జనరల్ సెక్రటరీ అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పార్టీ పట్టణ అధ్యక్షుల వద్దకు వెళ్లి



మీరు వివరాలు అందించాలని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో సంగారెడ్డిలో రహదారి విస్తరణ పనులు చేపట్టారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ పనులు చేపట్టారు. అప్పుడు సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా జగ్గారెడ్డి ఉన్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేశారు జగ్గారెడ్డి."2005-2006లో నేను ఎమ్మెల్యే, వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి. సంగారెడ్డి చౌరస్తా నుంచి పఠాన్ చెర్వు గంగారాం వరకూ రోడ్డు వెడల్పు చేయాలని నిర్ణయించారు. ఈ మార్గాన్ని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు అప్పుడు రూ.1000 కోట్లు కేటాయించారు. పనులు ప్రారంభించిన తర్వాత సంగారెడ్డి చౌరస్తాలో భూలక్ష్మమ్మ గుడి మధ్యలో ఉండేది. తప్పనిసరి పరిస్థితులలో భూలక్ష్మమ్మ అమ్మవారి గుడిని అక్కడి నుంచి తీసి, సంగమేశ్వర గుడిలో పెట్టాల్సి వచ్చింది. అమ్మవారి విగ్రహాలను కూడా అక్కడే ఉంచాం.అయితే 2005-06లో తొలగించిన భూలక్ష్మమ్మ విగ్రహాలు, గుడిని మళ్లీ పూర్వపు స్థానంలో ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాం. ఇప్పుడు ఆ సమయం వచ్చింది. అయితే ఇప్పుడు మళ్లీ రోడ్డు వెడల్పు అవుతోంది. రోడ్డు వెడల్పు పనులలో భాగంగా కొంతమంది పండ్ల దుకాణాలు, టిఫిన్ బండ్లు, పాన్ డబ్బాల నిర్వాహకులు ఉపాధి కోల్పోతున్నట్లు తెలిసింది. అలాంటి వారు వివరాలు అందించండి. రహదారి పనులు పూర్తి కాగానే గుడిని, పండ్ల దుకాణాలు, టిఫిన్ సెంటర్లను ఏర్పాటు చేయిస్తాం. వారికి తిరిగి ఉపాధి కల్పిస్తాం.. అని జగ్గారెడ్డి సూచించారు.

# 'ఇందిరమ్మ' దరఖాస్తుదారులకు అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లు

హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో స్థలాల లభ్యత ఉన్నచోట ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల కోసం స్టిల్ట్9, స్టిల్ట్5, జీ3 అంతస్థుల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించాలని హౌసింగ్ శాఖ ప్రణాళికలు రూపొందించింది. ఎకరానికి స్టిల్ట్9 అంతస్థుల్లో 200-220 ఫ్లాట్‌లు, స్టిల్ట్5 అంతస్థుల్లో 150-200, జీ3 విధానంలో 120-150 ఫ్లాట్‌లు నిర్మించి ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఇందుకు సుమారు 415-500 చదరపు అడుగుల మధ్యలో రెండు పడకల గదుల ఇళ్లు ఉండేలా ఆకృతులను రూపొందించనున్నారు. ఇప్పటికే హైదరాబాద్ పరిధిలో 5 మురికి వాడలను, వాంబే, ఈడబ్ల్యూఎస్ పథకాల కింద నిర్మించి శిథిలావస్థకు చేరిన మరో 12 కాలనీలను



గుర్తించారు.గ్రౌండ్ ఫ్లోర్‌లో గదులు ఉండవు : మేడ్చల్‌జిల్లాలో 28 ప్రాంతాల్లో సర్కారు స్థలాలను గుర్తించారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఇక్రిశాట్ వద్ద 5 ఎకరాలు, మార్బ నగర్‌లో ఆరు ఎకరాలు, లక్దారంలో 130 ఎకరాల్లో బహుళ అంతస్థుల భవనాలు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చింది. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్‌లలో కూడా ఇదే తరహాలో ఇళ్లను నిర్మించి, పేదలకు ఇవ్వాలని భావిస్తోంది. ఈ స్టిల్ట్ పద్ధతిలో నిర్మించే బహుళ అంతస్థుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌లో గదులు ఉండవు. ఇక్కడ వాహనాల పార్కింగ్?, వాణిజ్య సముదాయాల గదులను నిర్మిస్తారు. జీ3 విధానంలో మాత్రం గ్రౌండ్? ఫ్లోర్‌లో గదులను నిర్మించి ఇస్తారు.ఎల్-2 జాబితాకు కేటాయి పులు ఇలా : రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 77.68 లక్షల దరఖాస్తులు వచ్చాయి. చాలా వరకు ఇళ్లకు అర్హత ఉండి, స్థలాలు లేని దరఖాస్తుదారులు 2.14 లక్షల మంది ఉన్నారు. ప్రస్తుతం స్థలాలు ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లను కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షలను మంజూరు చేస్తోంది. ఇప్పుడు ఎల్-2 జాబితాలోని పేదల కోసం అపార్ట్‌మెంట్‌లు కట్టి, ఫ్లాట్‌లను కేటాయించనుంది. శిథిలావస్థకు చేరిన కాలనీల్లోని వారికి కూడా అవకాశం ఇవ్వనుంది. ప్రస్తుతం బహుళ అంతస్థుల భవనాలకు ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు అనువుగా ఉన్నాయో గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు సూచించింది.

# మేడారంలో ఘోర ప్రమాదం.. రాతి కట్టడం పడి బాలుడి కాలు తొలగింపు

ములుగు, ఏప్రిల్3: ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారంలో తీవ్ర విషాదం నెలకొంది. ఊహించని రీతిలో జరిగిన ప్రమాదం, ఒక చిన్నారి జీవితంలో చీకటిని నింపింది. మేడారం పూజారి సిద్ధబోయిన రమేశ్ కుమార్ కొడుకు యువన్‌పై ఒక్కసారిగా రాతి కట్టడం కూలి పడటంతో ఈ దారుణం జరిగింది. వెంటనే తల్లిదండ్రులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు.స్థానికుల సమాచారం ప్రకారం.. బాలుడు యువన్ ఆడుకుంటున్న సమయంలో సమీపంలోని ఒక రాతి కట్టడం ఒక్కసాస్థానికుల సమాచారం ప్రకారం.. రిగా అతడిపై పడింది. ఈ ప్రమాదంలో బాలుడి కాలు తీవ్రంగా గాయపడింది. ప్రమాదం జరిగిన వెంటనే యువన్ తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలుడిని తల్లిదండ్రులు హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. బాలుడి పిరిస్థితి పరీక్షించిన వైద్యులు, గాయం తీవ్రంగా ఉండటంతో ఇన్ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో కాలును తొలగించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. తమ కళ్ల ముందు ఆడుకోవాల్సిన బిడ్డ, ఇలా కాలు కోల్పోయి వికలాంగుడిగా మారడాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో వారి ఆవేదన చూసి స్థానికులు సైతం చలించిపోయారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com